

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:9(3), September, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

# విశిష్ట కావ్యము – చిత్ర భారతము

## (Vishista Kaavyamu – Chitra Bhaararamu)

పరిచయ కర్త

Dr M. RAMESH BABU

HNo. 9-13/8, Street No . 8

RAVINDRA NAGAR COLONY

HUBSIGUDA , HYD 500007.

drrameshmamidala@gmail.com

**కావ్యపరిచయం**: ఒకవైపు సంప్రదాయ అభిమానాన్ని కొనసాగిస్తూనే తెలంగాణ ప్రాంతం ప్రయోగానికి పెట్టింది పేరుగా నిలిచింది. ఈ తెలంగాణా ప్రాంతం నుండే తొలి తెలుగు పురాణకర్త మారన (మార్కండేయపురాణం), తొలి ద్విపద కావ్య కర్త సోమన (బసవపురాణం), తోలి శతక కర్త పాల్కురికి సోమన (వృశాధిపశతకం) తొలి వచన కర్త కృష్ణమాచార్యులు (సింహగిరి వచనాలు) తొలి చంపూ రామాయణ కర్త గోన బుద్ధారెడ్డి (భాస్కర రామాయణం) తొలి జంటకవులు విఠల – కాచభూపతులు వచ్చారు. అలాగే తొలి స్వతంత్ర్య కావ్యకర్త చరిగొండ ధర్మన్న ( చిత్ర భారతం) కూడా తెలంగాణా ప్రాంతమువాడే. తెలుగు సాహిత్య చరిత్రలో దీర్ఘకాలం అజ్ఞాతంలో ఉండి వెలుగులోకి వచ్చిన కావ్యాలలో చరికొండ ధర్మన్న చిత్ర భారతం ఒకటి. దీని రచయిత ‘శతలేఖినీ’ సురత్రాణ బిరుదాంకితుడైన చరికొండ ధర్మన్న. పరిశోధకుల ప్రకారం ఈ కావ్యం తొలిసారిగా ప్రబంధ లక్షణాలు కలిగినది గాను, తొలి స్వతంత్ర్య రచన గాను, మరియు కల్పిత పురాణ గాథగానూ చెప్పవచ్చు. ధర్మన్న మహబూనగర్ జిల్లా చరిగొండ గ్రామానికి చెందినవాడు. ప్రముఖ పరిశోధకులు సంగన భట్ల నరసయ్య గారు చెప్పినట్లు ధర్మన్న పూర్వీకులు ధర్మపురి నివాసుని (శ్రీ లక్ష్మీనారసింహుని) భక్తులైనందున ఆ వంశమున వ్యక్తుల పేర్లకు ధర్మపురి లేదా ధర్మన్న పేర్లు పెట్టికొని ఉండవచ్చును. ఈ గ్రంథము తొలుత వీరేశలింగము పంతులుగారు అచ్చువేసినాడు. వావిళ్ళవారు 1934 లో ప్రచురించిన ఈ కావ్య పీఠికలో కందుకూరి వీరేశలింగము గారు ఈ కావ్య ప్రశస్తిని తొలిసారిగా సాహిత్యలోకానికి పరిచయం చేశారు. ఈయన ప్రకారము చరిగొండ ధర్మన చిత్రభారతము ప్రబంధ లక్షణాలతో కూడిన మొదటి కావ్యముగా చెప్పవచ్చు. 8 ఆశ్వాసాల ఈ కావ్యం 1304 గద్యపద్యాలతో కూడిఉంది. ప్రబంధ కథకు ఆద్యునిగా అల్లసాని పెద్దనను, కల్పిత కథకు ఆద్యునిగా పింగళి సూరన ను చెబుతుంటాం. కాని వీరికన్నా ముందే ధ్ధాదాపు 1505-1510 ప్రాంతంలో ప్రబంధ లక్షణాలతో ఈ కల్పితకథ ను వ్రాసాడు ధర్మన్న.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:9(3), September, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

**కవికాలం** : కావ్య పీఠిక ఆధారంగా "చరిగొండ ధర్మన్న క్రీ.శ. 15వ శతాబ్ది చివరి రోజులలో జీవించినట్లు తెలుస్తుంది. చిత్రభారతం తొలి ముద్రణ 1934లో వావిళ్ళవారు ఓలేటి వేంకటరామశాస్త్రిగారి పరిష్కరణంలో ధర్మన్న మొదటి శ్రీ రంగరాయల కాలం (క్రీ.శ.1574-1585) వాడని భావించారు. కాని ఈ కాల నిర్ణయంలో ప్రామాణికత లేదు. సరియైంది కాదు. ధర్మన్న ఎక్కడివాడో వారికి తెలియదు. చరిగొండ ధర్మన్న కృతినంకితం చేసిన ఎనుములపల్లి పెద్దన్న చిత్తపుఖానుని మంత్రి. ఈ రాజుకు షితాబుఖాన్ అని మరో పేరు. ఈతడు తొలుత హిందువే. సీతాపతిరాజు. చిత్తాంబుఖానుడని చిత్రభారతం తెల్పింది. ఈతనిని ఓరుగంటి ప్రభువుగా పేర్కొంది. వరంగల్ కోటలో షితాబ్ ఖాన్ సభామందిరం ఖుష్ మహల్ పేరుతో ఉంది. ఈ సుల్తాన్ శాసనం క్రీ.శ. 1504 నాటిది ఓరుగల్లు కోటలో ఉంది."

**కథా పరిచయం**: తుల్యుడనే ముని తపస్సు చేసుకొంటూ ఉండగా, అతని తపస్సుకు తన సింహాసనం పోతుందని ఇంద్రుడు రంభాద్యప్సరసలను తుల్యుని తపోభంగానికి పంపుతాడు. రంభ తపోభంగ ప్రయత్నంలో తాను భంగపడి, తుల్యునిచేత శపించబడి గుఱ్ఱమైపోతుంది. క్షమించమని ప్రార్థించిన రంభకు, తుల్యుడు శాపవిమోచనం వివరిస్తూ కుండినపురాని పరిపాలించే చతుర్ధన మహారాజుకు నీవు అశ్వమై, ముల్లోకాలు తిప్పితే పూర్వరూపం వస్తుందని చెపుతాడు. రంభ చతుర్ధన మహారాజుకు తర్వాతి కాలంలో వేటకు వెళ్ళినప్పుడు అడవిలో లభిస్తుంది. రాజు అదిరోహించే అశ్వమై ముల్లోకాలు రాజును తిప్పుతూ ఉంటుంది. ఇలా ఒకరోజు రాజు తో ప్రయాణిస్తున్నపుడు అలసటతో ఆకాశమార్గాన నురగ కక్కుతుంది. ఆ నురగ ద్వారకానగరములో ఆ రాజ్యమేలే కృష్ణుడు ఓ సుప్రభాతవేళ సూర్యునికి అర్ఘ్యమిస్తుండగా నేరుగా అతని దోసిట పడుతుంది. దీనితో కృష్ణుడు కోపించి ఆ హయము మీద ఉన్న చతుర్ధనుణ్ణి చంపడానికి శపథం చేస్తాడు. ఈ విషయం తెలుసుకున్న చతుర్ధనుడు భయపడి వెంటనే రంభ ఇచ్చిన మంత్రబలంతో వివిధ దేవతలనాకర్షించి శరణు అడుగుతాడు. ముందుగా ఇంద్రుడు కృష్ణునితో యుద్ధమునకు అశక్తత తెలిపి గతంలో తాను పారిజాతాపహరణ గాథను తుల్యునకు వివరిస్తాడు. తర్వాత శివుని శరణు కోరగా తానూ కూడా తన అశక్తతను తెలిపి, తను కూడా గతంలో ఉషా పరిణయ సందర్భమున బాణాసుర రక్షణలో యుద్ధము చేసి విఫలుణ్ణయ్యానని చెపుతాడు. మరో ప్రయత్నంగా బ్రహ్మను శరణు కోరగా గో హరణగాథను గాథను తెలిపి శ్రీకృష్ణుని బాల్యంలో తను ఏవిధంగా విఫలుడయ్యాడో తెలిపి తన అశక్తతను తెలుపుతాడు. చివరగా చతుర్ధనుడు ఒక భిల్లుని వలన తన రాజ్యానికి వచ్చిన అర్జునుని గూర్చి విని, అర్జునుని శరణు కోరుతాడు. విషయం తెలియక అభయమిచ్చిన అర్జునుడు ఆ తర్వాత విషయం తెలిసి, కృష్ణునితో యుద్ధం ఏ మాత్రం ఇష్టం లేకున్నా, అర్జునుడు తన శరణాగత వత్సల బిరుదు వ్యర్థమవుతుందని భావించి, పాండవ కౌరవ సమేతంగా కృష్ణునితో యుద్ధం చేస్తాడు. యాదవ పాండవ రణంలో కృష్ణుడు అందరినీ వధిస్తాడు. ఒక్క ధర్మరాజును చంపడు. ధర్మజ ప్రార్థనతో తిరిగి అందరినీ పునర్జీవితులను చేయడం తో కథ సుఖాంతం అవుతుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:9(3), September, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

**కావ్య విశిష్టత**: చరిగొండ ధర్మన్న రాసిన ఈ 'చిత్రభారత' కృతి నిజంగా విచిత్ర భారతమే ఈ కావ్యములో ప్రధాన కథకు అనుసంధానంగా సందర్భాన్ని బట్టి పారిజాతాపహరణ గాథ ఉషాపరిణయ గాథ, గోహరణ గాథలు వస్తాయి. అలాగే ఈ చిత్ర భారతములో అనేక వర్ణనలు కలవు 1. నైమిషారణ్య వర్ణనము 2. పాతాళలోక వర్ణనము 3. పురవర్ణనము 4. వసంత, గ్రీష్మాది ఋతు వర్ణనము 5 వనకేళీ వర్ణనము 6. సరోర వర్ణనము 7. జలకేళీ వర్ణనము. 8. స్త్రీ వర్ణనము 9. రాజు వర్ణనము 10 మృగయా వర్ణనము 11. అశ్వవర్ణనము 12. నదీ వర్ణనము 13. నగర వర్ణనము 14. సభామందిర వర్ణనము 15. విరహ వర్ణనము 16. రతీ వర్ణనము 17.ద్యూత వర్ణనము 18. సూరోదయ, సూర్యాస్తమయ వంటి అష్టాదశ వర్ణనలు ఈ కావ్యములో చూడవచ్చు.

**చిత్ర భారత కావ్య ప్రేరణ**: సంగనభట్ల గారు చెప్పినట్లుగా **ఈ చిత్ర భారత కల్పిత కథ ఎన్నో కావ్యాలకు, కథలకు, నాటకాలకు ప్రేరణగా నిల్చింది. వారి మాటల్లోనే " పింగళి సూరనకు మరో కల్పిత కావ్యం (కళాపూర్ణోదయం) రాయడానికి ప్రేరణ అయింది. అల్లసాని పెద్దన ప్రబంధాల్లో వేట వర్ణనకు, కృష్ణదేవరాయలు ఆముక్త మాల్యదలో రాజనీతి రాయడానికి, నంది తిమ్మనకు పారిజాత పహరణ గాథ రాయడానికి, కనపర్తి అబ్బయామాత్యుడు అనిరుద్ధ చరిత్ర రాయడానికి, ఇంకా ఎందరికో కథాభిక్ష, వర్ణనాభిక్ష ప్రసాదించిన ఘనకావ్యం ఇది**. నురుగు దోసిట్లో పడిందని ధర్మన్న రాయగా, ఉమ్మిపైనుంచి పడిందని చిలకమర్తి రాశారు. చతుర్ధన మహారాజుకు బదులు, గయుడు దోషి ఇక్కడ. యక్షగానంలో మరో పేరు. ఈ విధంగా కథలో చిన్న చిన్న మార్పులు జరిగాయి. దైవమైన కృష్ణుని చేతిలో గయుడు ఉమ్మివేయడం కంటే, పై లోకాల్లో విహరించే గుర్రం అలసి, నురగలు కక్కి, గాలికి జారి, కృష్ణుని చేతిలో పడిందన్న ధర్మన్న కథే ఔచిత్యవంతంగా ఉంది. చిలకమర్తి కాలానికి కృష్ణార్జునులు విరగ దిట్టుకున్నారు. ధర్మన్న కాలానికి పాత్రల ఔచిత్యానికి భంగం కలుగలేదు. ధర్మన్న ఔచిత్యాన్ని పాటించే సుకవి. రాను రాను తెలుగువారికి దూషణయుద్ధాలే రుచించాయి." అలాగే మరోచోట . "కేవల కల్పనా కథలు కృత్రిమ రత్నములు" అని ఈసడించిన రామరాజభూషణుడు పింగళి సూరనను కాక ధర్మనను దృష్టిలో పెట్టుకొనే అని ఉంటాడు. ధర్మన, భట్టుమూర్తులు శతావధానులు." అంటారు సంగన భట్ల నరసయ్య గారు.

ఉపయుక్త గ్రంథాలు

1. చిత్రభారతం – వావిళ్ల రామస్వామిశాస్త్రులు ఆండ్ సన్స్ వారి ప్రచురణ 1934 సం.
2. చిత్రభారతం కావ్య పరిచయం – సంగనభట్ల నరసయ్య - మయూఖ పత్రిక
3. వికీపీడియా సమాచారం.

.